## బోగారంలో అంబేద్కర్ విగ్రహ దాతకు ఘనంగా సన్మానం



**- సత్కరించిన యువజన సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు**

రామన్నపేట, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మేడి అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి విగ్రహ దాత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సన్మానినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతల మల్లేష్, మేడి సాయి బాబా, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, కోశాధికారి మేడి నర్సింహా, సహాయ కార్యదర్శి మేడి రామలింగం, సభ్యులు మేడి నర్సింహా, మేడి మల్లేష్, చిరంజీవి, నాయకులు ఎస్కే మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, బిన్.యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.కారేపల్లి మండల వ్యాప్తంగా అర్హులైన పట్టభద్రులు ఈనెల ఆరోవ తేదీ లోపల తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు..

## అవినీతి రహిత పాలన మోడీతోనే సాధ్యం



**- జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్**

పెబ్బేరు, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): అయ్యవారిపల్లి గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రధానమంత్రి మోడీ చేసినటువంటి ప్రభుత్వ పథకాల గురించి అభివృద్ధి గురించి కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గావ్ చలో అయ్యవారిపల్లి కార్యక్రమ ఇంచార్జ్ రాఘవేందర్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని నరేంద్ర మోడీ చేసినటువంటి అనేక అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం ఫిబ్రవరి 5 నుండి 12 వరకు కొనసాగుతుంది మోడీ 10 సంవత్సరాల పదవీకాలంలో ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన కొనసాగించడం జరిగిందని అన్నారు. దేశంలో నిరుపేదలను లక్ష్యంగా చేసుకొని ఉజ్వల యోజన ఉచితరేషన్ బియ్యం స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు, వికసిత్ భారత్ కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించే కార్యక్రమం, ఆడపిల్లల అభివృద్ధి లక్ష్యంగా సుకన్య సమృద్ధి యోజన, బేటి పడావో బేటి బచావో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవేందర్, ఓబీసీ మోర్చా పెబ్బేర్ రూలర్ మండల అధ్యక్షుడు వినోద్ సాగర్, బూత్ అధ్యక్షులు గణేష్, కిరణ్, కార్యకర్తలు నరేష్, రాజు, ఆంజనేయులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.స్వయం ఉపాధితో యువత రాణించాలి

## విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

**- బోగారం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**- ముఖ్య అతిథులుగా కూనూరు సాయి కుమార్ గౌడ్**

**- విద్యార్థులకి మోమెంటో, పరీక్ష ప్యాడ్ మరియు పెన్నుల పంపిణి**



రామన్నపేట, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలు చూసి ఆనందం వేసిందని, విద్యార్ధులు రకరకాల హోదాలలో ఈ రోజు వ్యవహరించడం సంతోషకరమైన విషయం అన్నారు. విద్యార్థులు చి/న్న వయస్సులోనే అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం సందర్బంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్, పెన్నులు, ఉత్తమ విద్యార్థులకి మోమెంటో లు అందజేశారు. స్వపరిపాలన వేడుకల్లో కలెక్టర్ గా లింగాస్వామి, జిల్లా విద్యాధికారి గా సాత్విక, ఎంపిడిఓ గా మణి, మండల విద్యాధికారి గా శశీధర్, సర్పంచ్ గా శ్రీ మౌని, హెడ్ మాస్టర్ గా జగన్, పిఈటి గా విఘ్నేష్, చైర్మన్ , క్లాస్ టిచర్ లు గా మల్లిఖార్జున్,సంతోష, అనూష, సాహితీ, తేజశ్రీ, తరుణ్, పిఏ గా వరుణ్, ఆఫీస్ సబార్డినేట్ గా రామ్ చరణ్ లు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.విఘ్నేశ్వర రాణి, వై.శ్రీలత, కె.శేకరయ్య, పి. శ్రీవాణి, విద్యా కమిటీ చైర్మన్ కడారి పాపయ్య, గ్రామ యువకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, కూనూరు బక్కులు, మోహన్ రెడ్డి, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక విలేకరులకు మాత్రమే జర్నలిస్ట్ పట్టాలు ఇవ్వాలి

**- తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు**



పెబ్బేరు, పిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్వంత ప్రయోజనాల కోసం తనకు అనుకూలంగా వార్తలు రాసిన వారికీ మాత్రమే జర్నలిస్టులకు పిజెపి కెనాల్ వద్ద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల పట్టాలని పంపిణీ చేశారు. పక్కనున్న శ్రీరంగాపురం మండలానికి చెందిన 12మంది విలేకరులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థానికంగా ఉన్న విలేకరులకు తీవ్ర అన్యాయం చేశారు. మాకు కుడ పట్టాలిస్తామని చెప్పి మాజీ మంత్రి మాయమాటలు చెప్పి మమ్మల్ని మోసం చేశారు. స్థానికంగా ఉన్నవారికి ఇవ్వకుండా పక్క మండలం వారికి పట్టాలు ఇవ్వడం సమంజసం కాదు కావున వారి పట్టాలు రద్దు చేసి మాకు న్యాయం చేయాలని తహశీల్దారు లక్ష్మీకీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తానన్నారు. ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు శ్రీరంగాపురం మండల విలేకరులు పట్టి ప్లాట్లు ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు జి.వి.ఉమాశంకర్, తరుణ్, ఎద్దుల శివరాజు, నందిశ్వర్, గాడిమూడి మన్నెం, రాములు, జ్యోతిష్, తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి వినతి

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

పెబ్బేరు, పిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను కలిసి పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో గల ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడు చేయాలని కోరారు. జాతీయ రహదారినీ ఆనుకుని ఉన్న పెబ్బేరు పట్టణంలోని ఆసుపత్రికి అత్యవసర సేవల అవసరం ఎక్కువగా ఉంటుందని దాంతో పాటు పెబ్బేరు పట్టణంలోని 25 వేల జనాభా, పెబ్బేరు మండలంలోని 25 నుంచి 30 వేల జనాభాకు ఈ ఆరోగ్య కేంద్రం నుంచే వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని, పెరుగుతున్న జనాభాను జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే



అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించిన మంత్రి వీలైనంత త్వరగా ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్ పైర్ పోటీకి ఎంపికైన బుగ్గ భార్గవి

రాజాపేట, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన బుగ్గ భార్గవి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి ఎంపికయ్యారు. శనివారం డీఈవో నారాయణరెడ్డి ఉత్తర్వులను వివరించారు. పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి చదివిన బుగ్గ భార్గవి జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి పాల్గొనగా "ఆవు పేడను ఎత్తేసే పరికరం" యూనిట్ ను గైడ్ టీచర్ బుస్స రమేష్ వ్యవహరించారు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బుగ్గ భార్గవి ని ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న రాజపేట కళాశాలలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, లెక్చరర్ల బృందం, తోటి విద్యార్థులు శాలువలతో సత్కరించి మిఠాయిని అందజేసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత పారుపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం బుగ్గ భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర జర్నలిస్టులు, చీర మహిపాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, అన్ని పార్టీల నాయకులు, ఉద్యోగులు, అభినందించారు.

# ఫిబ్రవరి 16 సమ్మెలో పాల్గొంటాం



- మున్సిపల్ కమిషనర్ కు నోటీస్
- కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరస

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఫిబ్రవరి 16 సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని నల్గొండ మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జె.ఏ.సి నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను పరోక్షంగా పెద్దపెద్ద కంపెనీల పరం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము కంపెనీల పరం అవుతుందని అన్నారు. 11వ పిఆర్సి చైర్మన్ సిఫారసుల చేసిన వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం 19,000, 22,500, 31,000 కేటగిరీల వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దహన సంస్కారాలకు 30,000 ఇవ్వాలని కోరారు. ఆదివారాలు పండగ సెలవులు ఎనిమిది అమలు చేయాలని, వాటర్ వర్క్స్ విభాగంలో కూడా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, ఐఎన్టియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినోద్దీన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు అవుట రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, జెఏసి నాయకులు పందుల లింగయ్య, సంతోష్, ఎండి లతీఫ్, మాదారం భాస్కర్, ఏ శ్రీదేవి, కె.ధనమ్మ, జి.జానమ్మ, పెరిక కళ్యాణ్, యాదగిరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మేడారంలో
## భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలి

రాజాపేట, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, చిన్న మేడారం కు వచ్చే భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని పలువురు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గద్దెల వద్దకు వెళ్లి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలంటే ప్రతి ఒక్కరు డబ్బులు చెల్లించాలనే విధానం సరైంది కాదని అభిప్రాయం వెలిబుచ్చారు. మాస్ జాతర కావడంతో పేద, సామాన్యులు జాతరకు అధిక సంఖ్యలో వస్తారని సెంటిమెంటును నిర్వాహకులు క్యాష్ చేసుకోవద్దని కోరారు. మొక్కుల సందర్భంగా బెల్లం, తలనీలాలు ఇతర మొక్కు వస్తువులు సరైన ధరకే విక్రయించేలా నిర్వాహకులు కార్యాలచరణ రూపొందించుకోవాలని అన్నారు. మహిళలు యువతులు అధికంగా వచ్చే ఈ జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. జాతరను నిర్వాహకులు వ్యాపారంగా చూడవద్దని కోరారు. అందుకోసం అనుబంధ అధికారులు చొరవ చూపాలని డబ్బుల పేరుతో తమకు శఠగోపం పెట్టొద్దని భక్తులు కోరారు. లేని పక్షంలో అధికారులపై తమకు అనుమానం వస్తుందని భక్తులు అభిప్రాయం వెలిబుచ్చారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రామన్నపేట, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈరోజు ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చింతకాయల వాణి, విద్యాశాఖ మంత్రిగా సంగపాక భవిత, కలెక్టర్ గా కన్నెబోయిన ఉదయ్ శ్రీ, డీఈవోగా బేక్కంటి రితిక,ఎండిఓ పిట్టల ప్రవళిక ఎమ్మార్వో గుండపూరి శివ, ఎంఈఓ గా గుండు సాత్విక్ లు వివిధ పోస్టులలో హోదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు. మీరు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని ప్రధానోపాధ్యాయులు ఏ.కనక సేన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల జీ.గణేష్, గోపాల్ రెడ్డి, వి.యోగితా బాలి, ఎం.భార్గవి, తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
## - పోస్టర్ ఆవిష్కరించిన మల్లెపల్లి జగన్మోహన్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ తెలంగాణ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా హిట్ అండ్ రన్ ఇతర డిమాండ్ల ఆటో, క్యాబ్,డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా బంద్ పోస్టర్ ఎల్బీనగర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైవర్ల భవిష్యత్తుపై ప్రభావం చూపే హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మీటర్ల రేట్లు పెంచాలని, ఆటో, క్యాబ్ రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఇయస్ఐతో కూడిన మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఆటో, క్యాబ్ టాక్సీ లకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి, మహాలక్ష్మి పథకం ద్వారా గిరాకీ లేకుండా నష్టపోయిన ఆటో,క్యాబ్ డ్రైవర్లకు నెలకు పదివేలు సహాయాన్ని ప్రకటిస్తూ బడ్జెట్లో పొందపరచాలి. 50 సంవత్సరాలు నిండిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు గీత నేత కార్మికులకు ఇచ్చినట్టుగా ప్రభుత్వమే పింఛన్ ఇవ్వాలి. అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఉబర్, రాపిడో టూవీలర్ వెంటనే నిషేధించాలి. ఫైనాన్సర్ల దళారుల దోపిడీని అరికట్టాలి. మిగిలిన తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. ఆటో, క్యాబ్, డ్రైవర్లు, ప్రజలు దేశవ్యాపిత బంద్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర అధ్యక్షులు దూపం అంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రేమ్ చందర్ రెడ్డి, సలహాదారులు మొగిలి ఈశ్వరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కొడుపూరి శ్రీశైలం, సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, తాటికొండ రవికుమార్, సుధాకర్, నాగింద్రప్ప, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో ఉచిత వైద్య శిబిరం



టేక్మాల్, ఫిబ్రవరి 10(తీన్మార్ న్యూస్): శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ పాపన్నపేట వారి ఆధ్వర్యంలో శనివారం టేక్మాల్ మండల కేంద్రము గాంధీ భవన్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాపన్న పేట లో గత రెండు సంవత్సరాలుగా నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఈనెల 10వ తేదీన టేక్మాల్ లోని గాంధీభవన్ వద్ద నిర్వహించిన వైద్య శిబిరానికి కంటి, ఆర్థోపెడిక్ (ఎముకల) వైద్యనిపునులు హాజరై ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సాయికిరణ్, వెంకటేశ్వర హాస్పిటల్ యాజమాన్యం వెంకటేష్ గౌడ్, విట్టలేశ్వర్, రవీందర్, నవీన్, సుమన్, శంకర కంటి ఆసుపత్రి ప్రశాంత్ రెడ్డి, సౌజన్యంతో టేక్మాల్ మండల నాయకులు నిమ్మ రమేష్ వీరప్ప, కిషోర్, రాజేశ్వర్, భాస్కర్, భాగయ్య, తదితరులు పాల్గొన్నారు.